:: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (19.11.2020)

**01.** పల్లవి : దేవునికి దేవికిని తెప్పల కోనేటమ్మ ।
వేవేలు మొక్కులు లోకపావని నీకమ్మా ॥ ॥ దేవునికి ॥

**02.** చరణం : ధర్మార్థ కామమోక్షతతులు నీ సోబనాలు ।
అర్మిలి నాలుగు వేదాలదె నీదరులు ।
నిర్మలపు నీ జలము నిండు సప్తసాగరాలు ।
కూర్మము నీలోతు వో కోనేరమ్మా ॥ ॥ దేవునికి ॥

**03.** చరణం : తగిన గంగాది తీర్థములు నీకడళ్ళు ।
జగతి దేవతలు నీ జలజంతులు ।
గగనపు పుణ్యలోకాలు నీదరి మేడలు ।
మొగి నీ చుట్టుమాకులు మునులోయమ్మా ॥ ॥ దేవునికి ॥

**04.** చరణం : వైకుంఠ నగరము వాకిలే నీ యాకారము ।
చేకొను పుణ్యములే నీ జీవభావము ।
యేకడను శ్రీ వేంకటేశుడే నీ వునికి ।
దీకొని నీతీర్థ మాడితిమి కావవమ్మా ॥ ॥ దేవునికి ॥

- - -